



ప్రేమ ప్రయాణం

- కులాలు,మతాలు, ప్రాంతాలు.. కావేవీ ప్రేమకు అడ్డు
- నిలువెత్తు సాక్ష్యంగా నిలుస్తున్న జంటలు
- పరస్పరం ఇష్టాఇష్టాలు, అభిప్రాయాలకు గౌరవం
- అర్థం చేసుకుంటేనే ప్రేమకు పరమార్థం
- నేడు ప్రేమికుల దినోత్సవం

7 లో



సిలువ గుట్ట జాతర కార్యక్రమంలో మాట్లాడుతున్న జగ్గారెడ్డి



సిలువ గుట్ట జాతరలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తూ జగ్గారెడ్డిని ఆశీర్వదిస్తున్న పాస్టర్లు

సిలువ గుట్ట జాతరలో జగ్గారెడ్డి

జాతరలో పాల్గొని క్రైస్తవులు


అడిగిన పనులు చేయిస్తానన్న జగ్గారెడ్డి

సంగారెడ్డి టౌన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండల పరిధిలోని గంగారంలో జరిగిన సిలువ గుట్ట జాతర ఉత్సవాల్లో టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పాల్గొన్నారు. ఈ మేరకు సిలువ గుట్ట పాస్టర్లు ప్రత్యేక ప్రార్థనలు చేసి జగ్గారెడ్డిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ సిలువ గుట్ట అభివృద్ధి కోసం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడకు వచ్చే భక్తుల కోసం మౌలిక వసతులు కల్పించేందుకు తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. కాగా, సిలువ గుట్టపై వాటర్ ట్యాంక్ మరమ్మతు కోసం రూ.1.50 లక్షలు జగ్గారెడ్డి నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ వైప్రభు, కొండాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు నర్సింహారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, నర్సింహులు, సునీల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.



జోరుగా సాగు.. సర్వేలో జాగు





- మెదక్ జిల్లాలో 2,57,256 ఎకరాల్లో వివిధ రకాల పంటలు
- డిజిటల్ సర్వేలో 25 వేల ఎకరాల వివరాలే నమోదు
- క్షేత్రస్థాయి సందర్శనలో ఇబ్బందులు
- యాప్‌లో తరచూ సాంకేతిక సమస్యలు



మెదక్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మెతుకు సీమలో యాసంగి పంటల సాగు జోరుగా సాగుతోంది. వరి నాట్లు దాదాపు పూర్తయ్యాయి. గడచిన వర్షాకాలం సీజన్‌లో సమృద్ధిగా వానలు కురియడంతో చెరువులు, కుంటలు, జలాశయాల్లో నీటి నిల్వలు పెరిగాయి, నీటి లభ్యత ఆశాజనకంగా ఉండడంతో ఈ యాసంగిలో రైతులు వరి సాగుపై ఉత్సాహం చూపుతున్నారు. ఇప్పటికే బోరుబావులు కింద నార్లు పోసిన ప్రాంతాల్లో నాట్లు జోరుగా సాగుతున్నాయి. ఆరుతడి పంటల్లో జొన్న విస్తీర్ణం పరంగా రెండో స్థానంలో ఉంది. మిగతా పంటలు నామమాత్రంగానే వేశారు.

వరికే మొగ్గు

జిల్లాలో యాసంగి సీజన్‌లో 2,57,256 ఎకరాల్లో పంటలు సాగు చేశరని వ్యవసాయశాఖ అంచనావేసింది. అత్యధికంగా వరి నాట్లు 2,49,505 లక్షల ఎకరాల్లో సాగు చేస్తున్నారు. జొన్న 4,203 ఎకరాలు, మొక్కజొన్న 2,201 ఎకరాలు, శనగ 143 ఎకరాలు, వేరుశనగ 53 ఎకరాలు, పొద్దు తిరుగుడు 181 ఎకరాల విస్తీర్ణంలో సాగుచేస్తున్నారు. ఇందుకు అనుగుణంగా వ్యవసాయ అధికారులు ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచారు.

మందకొడిగా పంటల సర్వే

పంటల సాగు వివరాలు కచ్చితంగా లెక్కించేందుకు ప్రభుత్వం చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే జిల్లాలో మందకొడిగా సాగుతోంది. ఈ నెల మొదటి వారంలో జిల్లావ్యాప్తంగా 76 క్లస్టర్లలో మండల విస్తీర్ణ అధికారుల ఆధ్వర్యంలో సర్వేను ప్రారంభించారు. ఇప్పటివరకు 24,466 ఎకరాలలో వివిధ పంటల సాగు వివరాలను ఫోన్ యాప్‌లో ద్వారా ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేశారు. పంటల నమోదులో కచ్చితత్వం లేకపోవడంతో ఎదురయ్యే సమస్యల పరిష్కారం కోసం బహుళ ప్రయోజనాలు చేకూర్చేందుకు కేంద్రం డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ విధానాన్ని తీసుకొచ్చింది. ఇందులో భాగంగా డిజిటల్ సర్వే నిర్వహిస్తున్నది. పంటల బీమాతో పాటు ప్రకృతి వైపరీత్యాలతో చోటు చేసుకునే నష్టాన్ని అంచనా వేయడం, పంటల సాగులో ఆధునికతను పెంచడమే ఈ సర్వే ముఖ్య ఉద్దేశం. ఈమేరకు గ్రామాల్లో వ్యవసాయాధికారులు చేపట్టిన సర్వేలో పలు సమస్యలు తలెత్తుతున్నాయి. ఐనప్పటికీ దీనికి ఉపయోగించే ఫోన్ యాప్‌లో తరచూ సాంకేతిక సమస్యలు ఏర్పడుతున్నాయని వ్యవసాయ విస్తీర్ణఅధికారులు వాపోతున్నారు. జిల్లా భౌగోళిక పరిస్థితుల దృష్యా కొండలు, గుట్టలు, వాగులు, వంకలు దాటుకుంటూ వ్యవసాయ క్షేత్రాల వద్దకు వెళ్లాల్సి వస్తోంది. నెట్‌వర్క్ కవరేజి ఉండడంలేదు. అదీకాక ఒక సర్వే నంబరు వద్ద వేరే రైతుల భూవివరాలు చూపడం తదితర సమస్యలు ఏర్పడుతున్నాయని చెబుతున్నారు. ఇక పంట వివరాలు నమోదు చేసి ఫొటో తీశాక స్టోరేజ్ చేయడానికి సమయం పడుతోందని, ఈ కారణాల వల్ల సర్వే నింపాదిగా సాగుతోందని వ్యవసాయ అధికారులు పేర్కొంటున్నారు.



జహీరాబాద్ పరిధిలోని పస్తాపూర్‌లో డీడీఎస్ కార్యాలయాన్ని ముట్టడించిన పాత కార్యకర్తలు

పాత కార్యకర్తలకు న్యాయం చేయండి

రూ. 6 కోట్ల రివాల్వింగ్ ఫండ్, భూములు తిరిగివ్వాలి

డీడీఎస్ వైస్ చైర్మన్‌కు పాత కార్యకర్తల వినతి

పస్తాపూర్‌లోని సంస్థ కార్యాలయం ముట్టడి

జహీరాబాద్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలోని డీడీఎస్(డెక్కన్ డెవలప్‌మెంట్ సొసైటీ)ను పాత కార్యకర్తలు ముట్టడించారు. పెండింగ్‌లో ఉన్న సుమారు రూ. 6 కోట్ల రివాల్వింగ్ ఫండ్‌ను ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈమేరకు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ డీడీఎస్ వైస్ చైర్మన్ రుక్మిణీరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డీడీఎస్ మాజీ వ్యవస్థాపకుడు గోపాల్, పలువురు మాట్లాడుతూ.. జహీరాబాద్ పట్టణంలో 1983లో ఏర్పాటైన డీడీఎస్‌కు జర్మనీకి చెందిన ఇవాంజెలిస్ట్ ఎరిటెక్స్ ఈవెంట్స్ విరాళాలు అందించేందుకు వచ్చిందన్నారు. దాంతో గ్రామాల్లో బాల్వాడిల అభివృద్ధి, మహిళాసంఘాల విస్తరణ, చిరుధాన్యాల సాగు, తదితర కార్యక్రమాలను చేపట్టేందుకుగాను డీడీఎస్ ముందుకు వచ్చిందని అన్నారు. అందులో భాగంగా 24 గ్రామాల్లో కొనుగోలు చేసి వాటిలో, అలాగే అధికారుల సహకారంతో ప్రభుత్వ భూముల్లో మహిళా సంఘాల సభ్యులు పంటలు, పండ్లతోటలను పండించేవారన్నారు. మహిళా సంఘాల సభ్యులు కొంత నగదును సేకరించి సంఘాల పేరుతో డీడీఎస్‌లో డిపాజిట్ చేశారని, క్రమేపీ కొందరు సీనియర్ మహిళా సంఘాల సభ్యులు లెక్కలను చెప్పాలని పట్టుబట్టి ప్రశ్నించడంతో దశలవారీగా వారిని తొలగించి, డీడీఎస్ చేపట్టే కార్యక్రమాలకు దూరంగా ఉంచారని తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని 24 గ్రామల్లో 200 ఎకరాల మేర బాల్వాడిలు, మహిళాసంఘాల సభ్యుల పేరుతో భూములను కొనుగోలు చేయగా, అందులో సుమారు 100 ఎకరాలను అమ్ముకున్నారని ఆరోపించారు. గత 30 ఏళ్లుగా ఈ సమస్య ఉందని, తాము డిపాజిట్ చేసిన డబ్బులను ఇవ్వాలని, బాల్వాడిల పేరిట కొనుగోలు చేసిన భూములను తమకు కేటాయించాలని ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు కోరుతున్నారు. తొలగించిన మహిళా సంఘాల కార్యకర్తలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. తమ సమస్యను పట్టించుకోక పోవడం మూలంగానే డీడీఎస్‌ను ముట్టడించాల్సి వచ్చిందన్నారు. పోలీసులు వచ్చి సమస్యను సామరస్యంగా పరిష్కరించుకోవాలని నచ్చచెప్పి ఆందోళనకారులను శాంతింపచేశారు. డీడీఎస్ వైస్ చైర్మన్ రుక్మిణీరావు, తదితరులు మాత్రం రివాల్వింగ్ ఫండ్ జమ ఉందని, మహిళాసంఘాల సభ్యులు గతంలో తీసుకున్న అప్పులను చెల్లించాల్సి ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పాత డీడీఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

భూములు అమ్మిన గ్రామాలివే...

- పాత సభ్యుల ఆరోపణ

డీడీఎస్ ఆధ్వర్యంలో పనిచేసిన పాతకార్యకర్తల అభ్యంతరాలను లెక్కచేయకుండా కొత్తవారిని సభ్యులుగా చేర్చుకుని డీడీఎస్ నిర్వాహకులు 100 ఎకరాల మేర భూములను అమ్ముకున్నారని నిరసనకారులు ఆరోపించారు. గ్రామాలవారీగా పస్తాపూర్-5, మాచ్నూర్-5, కుప్పానగర్-5, క్రిష్ణాపూర్4, అల్గోల్-5, ప్యాలవరం-6, ఎల్గొయి-5, కాశీంపూర్-7, మోరట్గ-5, సంగాపూర్-5, బొప్పన్‌పల్లి-7, ఈదులపల్లి-5, చీలమామిడి-5, రాయిపల్లి-3 ఎకరాల డీడీఎస్ భూములను విక్రయించారని వారు ఆరోపించారు.

ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకం

- మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్



కార్యక్రమంలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్‌రాజ్

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో స్టేజ్-2 అధికారుల పాత్ర కీలకమని మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్‌లో సర్పంచ్, జెడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలకు సంబంధించి రిటర్నింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల అధికారులు పోలింగ్‌కు ముందు రోజు, పోలింగ్ రోజు, కౌంటింగ్ సందర్భంగా అప్రమత్తంగా ఉంటూ సమర్థంగా విధులు నిర్వహించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నగేష్, ఆర్డీవో రమాదేవి, జడ్పీ సీఈవో ఎలయ్య, డీపీవో యాదయ్య, డీఈవో రాధాకిషన్, డీఎస్‌వో రాజిరెడ్డి, రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

జాతర వాల్‌పోస్టర్ ఆవిష్కరణ

ఏడుపాయల జాతరలో భక్తులకు అసౌర్యకం కలగకుండా చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాహుల్‌రాజ్ అధికారులను ఆదేశించారు. గురువారం సాయంత్రం కలెక్టరేట్‌లో ఏడుపాయల వనదుర్గా అమ్మవారి జాతర పోస్టర్‌ను ఆవిష్కరించారు. పార్కింగ్ ప్రణాళికపై అదనపు కలెక్టర్ నగేష్, దేవాదాయ, పోలీస్, గ్రామపంచాయతీ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. అధికారులు జాతర ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించి లోటుపాట్లు లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పొరపాట్లకు తావులేకుండా ప్రణాళికతో వ్యవహరించాలన్నారు. సమావేశంలో డీపీవో యాదయ్య, డీఎస్పీ ప్రసన్నకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి వేళ..

రక్త దాతలకు పిలుపు

- ఎండాకాలంలో రక్త నిల్వల కొరత ఏర్పడే అవకాశం
- గట్టెక్కేందుకు దాతల సహకారం అవసరం
- ముందుకొస్తేనే బాధితులకు ఉపశమనం

7

అట్టహాసంగా

పాలిటెక్నిక్ క్రీడలు ప్రారంభం

- మూడు రోజులపాటు నిర్వహణ

7

జాతీయ స్థాయి కబడ్డీ పోటీలకు సిద్దిపేట క్రీడాకారిణి

‘పని ప్రదేశాల్లో లైంగికంగా వేధిస్తే చర్యలు’

సంగారెడ్డి క్రైం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : పని ప్రదేశాల్లో లైంగిక వేదింపులకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ హెచ్చరించారు. సంగారెడ్డిలోని జిల్లా అటవీ శాఖ కార్యాలయంలో గురువారం నాడు పని ప్రదేశాల్లో లైంగిక వేదింపుల నిరోదక చట్టంపై అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీవోఎస్‌హెచ్ చట్టం-2013 ప్రకారం పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేదింపులకు పాల్పడితే శిక్షార్హులవుతారన్నారు. మహిళా ఉద్యోగులు, మహిళా కార్మికులు ఎవరైనా వేధింపులకు గురైతే తమకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

జోగిపేటలో షూటింగ్



జోగిపేట పట్టణంలో సినీ తారలు సందడి చేశారు. ఎస్ఎస్ మూవీ కార్పొరేషన్ బ్యానర్‌లో నిర్మిస్తున్న ‘వాషింగ్టన్ సుందర్’ అనే సినిమాలోని సన్నివేశాలను గురువారం పట్టణంతో పాటు డాకూరు శివారులోని ఎస్ఎన్ కేఫ్‌లో చిత్రీకరించారు.

-జోగిపేట, (ఆంధ్రజ్యోతి)

సరిపోదా పారిశ్రామిక కాలుష్యం

- కొత్తగా డంప్‌యార్డు కుంపటి వద్దేవద్దు
- నాలుగు దశాబ్ధాలుగా జల, వాయు కాలుష్యాలతో ఉమ్మడి జిన్నారం మండల ప్రజల సహజీవనం
- హైదరాబాద్ చుట్టూ శరవేగంగా ప్రగతి
- అభివృద్ధికి దూరంగానే పారిశ్రామిక ప్రాంతం
- డంప్‌యార్డు వస్తే జీవనం నరకప్రాయం
- భయాందోళనలో ప్రజలు



కాజీపల్లి శివారులో పరిశ్రమల వ్యర్థ జలాలు (ఫైల్)

జిన్నారం, గుమ్మడిదల, ఫిబ్రవరి, 13 (ఆంధ్రజ్యోతి): ఉమ్మడి జిన్నారం మండలం.. రాష్ట్ర రాజధాని శివారులో ఉన్నా అభివృద్ధికి ఆమడ దూరంలో ఉంది. పారిశ్రామికవాడల నుంచి నిత్యం జల, వాయు కాలుష్యంతో రియల్ ఎస్టేట్ వెంచర్లు, అపార్ట్‌మెంట్లు, వాణిజ్య కార్యకలపాలు లేనేలేవు. మండలంలోని 10 పంచాయతీల పరిధిలో 400 వరకు పరిశ్రమలుండగా.. వాటిలో 90 శాతం రసాయన పరిశ్రమలే. జల, వాయు కాలుష్యంతో ఈప్రాంత సహజ వనరులు ఆనవాళ్లు కోల్పోయాయి. దీంతో, హైదరాబాద్ నగరం చుట్టూ అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నా ఇక్కడ మాత్రం మూడు దశాబ్దాలుగా ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్టు ఉంది. ఇది చాలదన్నట్లు ప్రస్తుతం డంప్‌యార్డ్ ఏర్పాటును చేపట్టడంతో ఉమ్మడి మండలం కాలుష్యం కోరల్లో చిక్కుకోవటం తథ్యమనే ఆందోళన నెలకొన్నది.

కాలుష్యంతో సహజీవనం

నాలుగు దశబ్దాల క్రితం ప్రభుత్వాలు రాయితీలు ఇవ్వడంతో హైదరాబాద్ శివార్లలోని ఉమ్మడి జిన్నారం మండలంలోని గుమ్మడిదల, మంభాపూర్, బొంతపల్లి, దోమడుగు, కాజీపల్లి, బొల్లారం, గడ్డపోతారం వంటి ప్రాంతాల్లో పారిశ్రామివాడలు వెలిశాయి. 35 ఏళ్లలో 400కు పైగా పరిశ్రమలు ఏర్పాటు చేశారు. రసాయన పరిశ్రమల కారణంగా ఈప్రాంతం పూర్తిగా కాలుష్య కోరల్లో చిక్కుకున్నది. 10 గ్రామాల పరిధిలోని చెరువులు, కుంటలు, జలవనరులు కలుషితమయ్యాయి. పంటపొలాలు, అటవీ ప్రాంతాలు సహజత్వాన్ని కోల్పోయాయి. వాయు కాలుష్యంతో ఊపిరి సలపని పరిస్థితులు నెలకొన్నాయి. కొన్నిచోట్ల పాక్షికంగా వ్యవసాయం జరుగుతున్నా అత్యధిక భూములు బీడవారాయి. కాలుష్యంతో స్థానికులు వ్యాదుల బారినపడటం, మరణాలు సంభవించటం నిత్యకృత్యంలా మారింది. మూగ జీవాల పరిస్థితి చెప్పడానికి లేదు. భూగర్భ జలాలు పూర్తిగా కలుషితం కావడంతో ఆర్వోప్లాంట్లు, మిషన్ భగీరథ నీటిపైనే ఆయా గ్రామాలు ఆధారపడ్డాయి.

గుండెలపై డంప్‌యార్డు

ఇప్పటికే పరిశ్రమల కాలుష్యంతో ఇక్కట్లు పడుతున్న ఉమ్మడి మండల ప్రజలకు నల్లవల్లి శివారులోని ప్యారానగర్‌లో జీహెచ్‌ఎంసీ డంప్‌యార్డు ఏర్పాటు చేయడం తీవ్ర ఆందోళన కలిగిస్తున్నది. వ్యవసాయ భూములు, పచ్చని అటవీ ప్రాంతం కాలుష్యమయంగా మారనుందనే భయం స్థానికులను వెన్నాడుతోంది. నగరం నుంచి వచ్చే చెత్తను తరలించే వాహనాలు అన్నారం, దోమడుగు, బొంతపల్లి, గుమ్మడిదల మీదుగా వెళ్లడంతో ఆయా వాహనాల రద్దీ, దుర్వాసన, కాలుష్యంతో తాము జీవించలేని

మిగతా 8వ పేజీలో..

హోర్డింగ్‌ను తొలగించిన హైడ్రా

రామచంద్రాపురం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : హైడ్రా అక్రమ నిర్మాణాలనే కాదు.. అనుతిలేని పెద్దపెద్ద హోర్డింగ్‌లను కూలుస్తుంది. తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని అవుటర్ రింగ్‌రోడ్డు(ఓఆర్ఆర్) ఎగ్జిట్ నంబరు 2 వద్ద ఉన్న ఓ హోర్డింగ్‌ను గురువారం హైడ్రా అధికారుల ఆదేశాల మేరకు సిబ్బంది కూల్చివేశారు.

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో

నేడే బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.15,2.30,6.15,9.30

SVC శ్రీలక్ష్మీ/ఇంద్రనాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.30

విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45 | మెగా 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 8.45,11.30,2.30,5.00,10.30	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 10.10,2.00,4.40,7.30,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 11.20,2.10,8.00,10.50
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి 10.20,1.00,4.05,7.10,10.25	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.50,1.50,5.00,7.50,10.40	సినిమాస్ - బాలానగర్ 11.20,2.10,8.00,10.50
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.50,1.40,4.30,7.40,10.20	మంజీరామాల్ - కూకట్‌పల్లి 11.00,1.55,7.50,10.45	సినిమాస్ - చందానగర్ 11.20,2.10,8.00,10.50
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.40,2.20,5.10,8.10,11.00	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 11.00,1.50,7.40,11.15	సినీటౌన్ - మియాపూర్ 2.10,4.30,7.40
ఆర్.కె. - బంజారాహిల్స్ 10.35,4.20,10.30	మంత్రామాల్ - అత్తాపూర్ 11.30,2.20,5.10,8.00,10.50	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.10,4.30,7.40
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.30,2.20,5.10,8.00,10.50	సుధా - శాలిబండ 11.00,5.30,11.05	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.00,1.30,7.30,10.30
గలేరియా - పంజాగుట్ట 11.00,2.20,5.10,8.00,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 11.00,1.50,4.40,7.30,10.20	మూవీటైమ్ - అమీర్‌పేట 11.00,4.30,7.00,10.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 11.10,2.00,4.50,7.40,10.30	టి.ఎస్.ఆర్ - కొంపల్లి 11.30,2.20,5.10,8.00,10.50	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 9.00,2.30,8.00,10.30
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 10.35,1.40,4.30,7.20,10.15	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.30,1.25,4.20,7.35,10.30	స్కైమాల్ - సనత్‌నగర్ 10.30,4.00,10.00
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 11.00,1.50,4.40,7.30,10.20	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.50,1.45,4.35,7.30,10.25	టివోలి - సికింద్రాబాద్ 11.10,2.00,7.50,10.40
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 10.20,2.05,7.40,10.30	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,4.30,7.25,10.30	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి 11.20,2.10,5.00,7.50,10.40	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.45,4.35,7.30,10.25	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,7.00
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి 10.00,5.05,7.40,10.30	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,4.30,10.15	షా షహెన్‌షా - చింతల్ 11.00,2.00,7.00
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.20,1.10,5.10,8.00,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.20,4.35,7.40,10.25	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.45,2.15,5.15,8.00,11.15
ఎం.పి మాల్ - కాచిగూడ 10.35,1.55,4.45,7.30,10.20	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.40,4.35,7.30,10.25	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.40,1.35,4.30,7.25,10.20
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.00,12.45,4.50,7.40,10.40		అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.00,2.00,5.00,8.00,11.00
వెంకటరమణపద్మావతి - కాచిగూడ 11.15,2.30,6.15,9.30	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	శ్రీప్రేమ 70ఎంఎం - తుక్కుగూడ 11.00,2.00,6.00,9.00
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ 9.45pm	జ్యోతి 70 ఎ/సి - ఆర్‌సిపురం 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 - మియాపూర్ 11.00,2.15,6.00,9.15
శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 11.00,2.00,6.00,9.00
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.15,2.30,6.15,9.30	ఆరాధన 70 ఎ/సి - తార్నాక 11.00,2.00,6.00,9.00	శ్రీలక్ష్మి క.మం 70 - అల్వాల్ 11.00,2.00,6.00,9.00
అంజలి ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	అలంకార్ (ప్రతాప్) - లంగర్‌హౌస్ 11.00,2.00,6.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్ 11.15,6.15
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.00,2.00,6.00,9.00	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
సుష్మ 70 ఎ/సి - వనస్థలిపురం 11.00,2.00,6.00,9.00	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్ 11.15,2.15,6.15,9.15	లక్ష్మి 70ఎంఎం - శంషాబాద్ 11.00,2.00,6.00,9.00

విజయవంతమైన 2వ వారం



రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.15,6.30,9.15

సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 4.45pm	నెక్లెస్ సత్వ - కవాడిగూడ 11.10am	ఎస్ 2 సినిమాస్ - వరంగల్ 4.40pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.20am	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.45pm	వేణు మాల్ - నిజామాబాద్ 7.55pm
పివిఆర్ - ముసారాంబాగ్ 1.20pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 4.50pm	సినిమాస్ - ఆర్మూర్ 7.40pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.40pm	సినిమాస్ - బాలానగర్ 4.50pm	మీరజ్ సినిమాస్ - రాయచూర్ 4.50pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 12.50pm	సినిమాస్ - చందానగర్ 1.50pm	

KPS ఆదిత్య 70 - ఖమ్మం | వెంకటేశ్వర 70 - కరీంనగర్ | ప్రియా 35 - కామారెడ్డి

SRI LAKSHMI PICTURES 9885291789 / 9701690444



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

అర్జున్ 70 - కూకట్‌పల్లి 11.00,2.00 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30 | తాళ్ళూరి 70 - ఇసిఐఎల్ 11.15,6.15

ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 4.30,10.30	సినీటౌన్ - మియాపూర్ 1.30pm
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.10,8.00	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.30pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.30,4.25	మూవీటైమ్ - అమీర్‌పేట్ 1.30pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 2.00,7.50	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 5.00pm
ఎం.పి మాల్ - కాచిగూడ 4.15pm	స్కైమాల్ - సనత్‌నగర్ 1.00pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 10.40,4.40,7.40	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 5.15pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.50,7.50	మంజీరామాల్ - కూకట్‌పల్లి 2.35pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.20,10.40	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 2.40pm
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 1.05pm	మంత్రామాల్ - అత్తాపూర్ 1.10,8.10
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30pm	సుధా - శాలిబండ 5.00pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.05,7.45,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 4.00,11.05
ఆర్.కె. - బంజారాహిల్స్ 4.50pm	టివోలి - సికింద్రాబాద్ 4.50pm
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 1.50,7.50	సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.30,10.25
గలేరియా - పంజాగుట్ట 4.50,10.50	సినీ ప్లానెట్ - కొంపల్లి 7.30pm
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.40pm	సినీస్క్వేర్ - ఉప్పల్ 10.25,7.20
పివిఆర్ - ఎర్రమంజిల్ 1.50,7.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 7.30pm
పివిఆర్ - ముసారాంబాగ్ 1.45,7.15	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.25pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 4.40pm	లక్ష్మీకళ - మూసాపేట్ 11.00,4.25
అట్రియమ్ - గచ్చిబౌలి 1.45pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.35,7.20
శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 7.10pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.45pm
సినిమాస్ - బాలానగర్ 7.20pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 11.00,2.00,5.00
సినిమాస్ - చందానగర్ 7.10pm	

GEETHA FILM DISTRIBUTORS

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో

నేడే బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00

శ్రీకృష్ణ 70 - ఆలియాబాద్ 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 11.25am
PVR గలేరియా - పంజాగుట్ట 2.25pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 11.00am
INOX జిఎస్ఎమ్ - మదీనగూడ 1.35pm
Cinepolis టి.ఎస్.ఆర్ మాల్ - కొంపల్లి 2.00pm
Cinepolis డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.00am
మీరజ్ సినిమాస్ - బాలానగర్ 1.40pm
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 11.10am

ఎస్2 - వరంగల్	సినిమాస్ - ఆర్మూర్	శివసాయి 70ఎంఎం - ఐజా	వెంకటేశ్వర థియేటర్ - కోదాడ
శ్రీదేవి - హన్మకొండ	తిరుమల - మహబూబ్‌నగర్	రాఘవేంద్ర 70 - మక్తల్	వెంకటేశ్వర థియేటర్ - బాన్సువాడ
శ్రీనివాస - కరీంనగర్	వెంకటేశ్వర 70 - వనపర్తి	విజయ డీలక్స్ - పరకాల	శ్రీనివాస 70 - చొప్పదండి
గీతా - నిజామాబాద్	భవాని 70 - కొత్తకోట	తిరుమల థియేటర్ - గజ్వేల్	తార్ 70 ఎ/సి - పాల్వంచ
వేణుమాల్ - నిజామాబాద్	హరిహర క.మం - జమ్మికుంట	శాంతి థియేటర్ - మిర్యాల	అంజిరెడ్డి 70 - చౌటుపల్
GHR కాంప్లెక్స్ - కోదాడ	వెంకటేశ్వర 70 - తిరుమలగిరి	తిరుమల థియేటర్ - ములుగు	DEEPA ARTS

విజయవంతమైన 2వ వారం



సంధ్య 70 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.00,6.00,9.00

భ్రమరాంబ - కూకట్‌పల్లి	గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	జగదాంబ 70 - ఘట్‌కేసర్
అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి	ఈశ్వర్ - అత్తాపూర్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
కోణార్క్ 70 - దిల్‌సుఖ్‌నగర్	రంగ 70ఎంఎం - జీడిమెట్ల	సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్
ప్రశాంత్ 70 - సికింద్రాబాద్	సంగీత - ఆర్.సి.పురం	స్వప్న 70ఎంఎం - కాటేదాన్
శ్రీలక్ష్మి 70 ఎ/సి - కర్మన్‌ఘాట్	శ్రీరమణ 70 - అంబర్‌పేట్	శ్రీప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
సంపూర్ణ 70 - వనస్థలిపురం	తాళ్ళూరి 70 - ఇసిఐఎల్	ముకుంద్ 70 - మేడ్చల్
విమల్ - బాలానగర్	వైజయంతి 70 - నాచారం	సాయిపూజ 70 - సూరారం
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి	శివశక్తి 70 - కాప్రా	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
రాజ్యలక్ష్మి 70 ఎ/సి - ఉప్పల్	శ్రీదేవి 70 - చిలకలగూడ	శెట్టి సినిమాస్ - నారపల్లి
BR హైటెక్ - మాదాపూర్		వెంకటేశ్వర - గుమ్మడిదల
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	టిఎస్ఆర్ మాల్ - కొంపల్లి
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	అట్రియమ్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	ప్రిస్మ్ మాల్ - మల్లాపూర్	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	ఏషియన్ రాధిక - కాప్రా
ఎం.పి మాల్ - కాచిగూడ	సినిమాస్ - బాలానగర్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	సినిమాస్ - చందానగర్	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి	షా షహెన్‌షా - చింతల్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మూవీటైమ్ - అమీర్‌పేట	జె.పి.సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ఆర్.కె. - బంజారాహిల్స్	స్కైమాల్ - సనత్‌నగర్	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్
గలేరియా - పంజాగుట్ట	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	టివోలి - సికింద్రాబాద్
ఐకాన్ - హైటెక్‌సిటీ	మంత్రామాల్ - అత్తాపూర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	సుధా - శాలిబండ	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	మూవీమ్యాక్స్ - మౌలాలి
		వెంకటరమణపద్మావతి - కాచిగూడ

GEETHA FILM DISTRIBUTORS

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో

నేడే బ్రహ్మాండమైన విడుదల



వెంకటసాయి 70 - కీసర 11.00,2.00,6.00,9.00 | వెంకటేశ్వర 70 - గుమ్మడిదల 11.00,2.00,6.00,9.00

ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.25pm
జె.పి. సినిమాస్ - చందానగర్ 4.25pm
PVR ఫోరం మాల్ - కూకట్‌పల్లి 2.05pm
PVR గలేరియా - పంజాగుట్ట 10.30,2.25,5.05
PVR పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 1.05pm
PVR పివిఆర్ - ముసారాంబాగ్ 1.40pm
Cinepolis టి.ఎస్.ఆర్ మాల్ - కొంపల్లి 2.20pm
Cinepolis శాలినీ శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.50pm
Cinepolis మీరజ్ సినిమాస్ - చందానగర్ 1.50pm

ఎస్2 - వరంగల్	శ్రీనివాస - కరీంనగర్	వేణుమాల్ - నిజామాబాద్	సినిమాస్ - ఆర్మూర్
శ్రీదేవి - హన్మకొండ	గీతా - నిజామాబాద్	GHR కాంప్లెక్స్ - కోదాడ	తిరుమల - మహబూబ్‌నగర్

SRI LAKSHMI JYOTHI CREATIONS THRO RAJA RAJESHWARI FILMS 7702777715/9030161717

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 - నారాయణగూడ 11.00,2.00,6.00,9.00

మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.15am

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.45am	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 4.30pm
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.35pm	మూవీటైమ్ - అమీర్‌పేట్ 2.00pm
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.35pm	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 10.20am
సినీమార్ట్ - ఆర్.సి.పురం 4.40pm	టివోలి - సికింద్రాబాద్ 1.50pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 1.45pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 8.15pm
ఏషియన్ రాధిక - కాప్రా 4.30pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 11.00am
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.20pm	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.10pm

GLOBAL CINEMAS RELEASE



RAMAKRISHNA 35MM ABIDS	MUKTA A2 SENSATION KHAIRATABAD

AMB CINEMAS GACHHIBOWLI	PRASADS MULTIPLEX NTR GARDENS	APARNA CINEMAS NALLAGANDLA

PVR - INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | PRISM MALL- GACHIBOWLI | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MADINAGUDA | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI

Cinepolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL | TNR MALL - KOMPALI

MIRAJ CINEMAS: SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI

ASIAN: CINE PLANET - KOMPALLY | CINE SQUARE - UPPAL | SIVA GANGA - DSKN | CINEPRIDE SHASHIKALA - MOOSAPET | SHA SHAENSHA - CHINTAL | M CUBE MALL - ATTAPUR | RADHIKA - KAPRA | MUKTA CINEMA A2 MJR CINEMAS | SWAPNA - KATEDAN |

MOVIE TIME: GACHHIBOWLI | AMEERPET | SKY MALL-SANATHNAGAR | AAA CINEMAS AMEERPET

TIVOLI SECUNDERABAD | MOVIE MAX AMR MALL - MOULALI

INDRA VENKATARAMANA COMPLEX - KACHIGUDA | J PRASAD MADINAGUDA | SAI PUJA SURARAM

PVR S2 (Warangal) | ASIAN SRIDEVI MULTIPLEX (Hanamkonda, Warangal) | ASIAN USHA PRASAD (Nizamabad) | PVR VENU MALL (Nizamabad) | NATRAJ THEATRE (Nizamabad) | AVD MULTIPLEX (Mahaboobnagar) | AVD MULTIPLEX (Mahaboobnagar) | VITROSS (Miryalaguda) | ASIAN SAI RAM (Khammam) | MAHESHWARI THEATRE (Adilabad) | SVC GEMINI Manchiriyal) | MUKTA A2 CINEMAS SRINIVASA (Karimnagar) | PVR CINEMAS (Armoor) | SHETTY MULTIPLEX (Gulbarga) | INOX ORCHID MALL (Gulbarga) | INDRA CINEMAS SAPNA MALL (Bidar) | MIRAJ CINEMAS (Raichur) | YADAGIRI THEATRE (Santosh Nagar).

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
ఎ.ఎం.బి సినిమాస్ - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	సినీటౌన్ - మియాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	టి.ఎస్.ఆర్ - కొంపల్లి	స్కైమాల్ - సనత్‌నగర్
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	టివోలి - సికింద్రాబాద్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి	సినీ ప్లానెట్ - కొంపల్లి	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
అట్రియమ్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్	షా షహెన్‌షా - చింతల్
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి	ఏషియన్ రాధిక - కాప్రా	లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్	మూవీమ్యాక్స్ - మౌలాలి
ఎం.పి మాల్ - కాచిగూడ	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి	జె.పి.సినిమాస్ - చందానగర్
జిఎస్ఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

GLOBAL CINEMAS RELEASE మరియు మీ అభిమాన థియేటర్లలో


విజయవంతమైన 5వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మల్లిఖార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00pm | తాళ్ళూరి - ఇసిఐఎల్ 2.15,9.15

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 2.40,7.50	టి.ఎస్.ఆర్ - కొంపల్లి 4.35,10.35
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 1.20,7.15	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 8.05pm
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 7.20pm	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 1.40pm
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.30,7.50	సినీమార్ట్ - ఆర్.సి.పురం 1.40,7.30
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 4.50pm	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.30pm
గలేరియా - పంజాగుట్ట 1.50,7.50	సినీస్క్వేర్ - ఉప్పల్ 1.30,10.20
ఐకాన్ - హైటెక్‌సిటీ 7.40pm	ఏషియన్ రాధిక - కాప్రా 4.15pm
పివిఆర్ - ఎర్రమంజిల్ 4.50,10.50	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 1.20pm
పివిఆర్ - ముసారాంబాగ్ 4.15pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.25pm
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి 1.40pm	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.00pm
అట్రియమ్ - గచ్చిబౌలి 4.40pm	సినిమాస్ - బాలానగర్ 4.20pm
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి 1.35pm	సినిమాస్ - చందానగర్ 5.00pm
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 4.00pm	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 7.45pm
ఎం.పి మాల్ - కాచిగూడ 1.15pm	మూవీటైమ్ - అమీర్‌పేట్ 7.30pm
జిఎస్ఎమ్ - మదీనగూడ 1.40pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 7.30pm
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 4.50pm	టివోలి - సికింద్రాబాద్ 7.40pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 1.20pm	లక్ష్మీకళ - మూసాపేట్ 11.15,2.30,6.15,9.30
మంజీరామాల్ - కూకట్‌పల్లి 4.50pm	మూవీమ్యాక్స్ - మౌలాలి 1.30,7.30
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 4.40pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 4.30,10.20
మంత్రామాల్ - అత్తాపూర్ 10.55pm	అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 1.55,4.55,7.55



INDRA VENKATARAMANA PADMAVATHI - KACHIGUDA
MUKTA A2 RAMAKRISHNA 70MM - ABIDS
TARAKARAMA CINEPLEX - KACHIGUDA
MAHALAXMI - KOTHAPET | SREERAMANA DIGITAL - AMBERPET | PRASADS MULTIPLEX - NTR GARDENS | AMB CINEMAS - GACHIBOWLI | **PVR - INOX CINEMAS: -** NEXUS MALL - KUKATPALLY | IRRUM MANZIL - KHAIRTABAD|INORBIT MALL - MADHAPUR | PRESTON PRIME - GACHIBOWLI | ICON - HITECH CITY | R.K.COMPLEX - BANJARAHILLS | PLAY HOUSE HYDERABAD NEXT GALLERIA - PUNJAGUTTA | HYDERABAD NEXT GALLERIA - MOOSRAMBAGH | CENTRAL MALL - PUNJAGUTTA | PRISM MALL - GACHIBOWLI | ATRIUM MALL- GACHIBOWLI | GVK MALL - BANJARAHILLS | MAHESHWARI PARMESHWARI MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | ASHOKA ONE MALL - KUKATPALLY | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | **MIRAJ CINEMAS :** SHALINI SHIVANI - DILSUKHNAGAR | CENTRAL MALL - BALANAGAR | RAGHAVENDRA - MALKAJGIRI | CINETOWN - MIYAPUR | JP CINEMAS - CHANDANAGAR | **CINEPOLIS:** MANTRA MALL - ATTAPUR | LULU MALL - KUKATPALLY | DSL MALL - UPPAL | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | TNR NORTH CITY - KOMPALLY | **ASIAN CINEMAS:** CINESQUARE - UPPAL | RADHIKA - KAPRA | M CUBE MALL - ATTAPUR | MJR SQUARE - NARAPALLY | SHIVAGANGA - DILSUKHNAGAR | CINEPLANET - KOMPALLY | GPR - KUKATPALLY | LAXMIKALA CINEPRIDE - MOOSAPET | SHA SHEHANSHA - HMT ROAD CHINTAL | MUKTA A2 SENSATION - KHAIRTABAD | SWAPNA - KATEDAN | CINEMART - R.C.PURAM | CINETOWN INDRA / NAGENDRA - KARMANGHAT | J PRASAD MULTIPLEX - MADANIGUDA | TIVOLI CINEMAS - SEC'BAD | APARNA CINEMAS - NALLAGANDLA | AAA CINEMAS - AMEERPET | PLATINUM MOVIE TIME - GACHIBOWLI | PLATINUM MOVIE TIME - AMEERPET | MOVIEMAX AMR MALL - SECUNDERABAD | MOVIE TIME CINEMAS SKYMALL - ERRAGADDA X ROADS

ప్రేమ ప్రయాణం





రెండు మనసుల మధ్య చిగురించే ప్రేమ కలకాలం కలిసుందామంటుంది. కులమని, మతమని, పెద్దలని పరీక్ష పెడుతుంది. ఈ ప్రేమ పరీక్షను ఎదుర్కొని పాసైతేనే పెళ్లితో నూరేళ్ల ప్రేమ ప్రయాణం మొదలవుతుంది. చాలా మంది ఈ అడ్డుగోడను అధిగమించేందుకు ఇంట్లో వాళ్లకు చెప్పకుండా వెళ్లి పోయి వివాహం చేసుకోవడం, ఆ తర్వాత కొన్నాళ్లకు పెద్దలతో కలిసి పోవడం, మరి కొన్ని చోట్ల ఎన్నాళ్లయినా ఎదురుచూసి పెద్దల ఆశీర్వాదంతోనే ఒక్కటవడం జరుగుతూనే ఉన్నాయి. అలా ప్రేమించుకుని వివాహ బంధంతో ఒక్కటై ప్రేమ ప్రయాణాన్ని కొనసాగిస్తున్న జంటలు ఎన్నో .. వాలెంటైన్స్ డే సందర్భంగా ఈ విశేషాలు మీకోసం..

స్నేహం కాస్త ప్రేమై.. కులాంతర వివాహం



మంత్రి దామోదర్ - పద్మిని దంపతులు

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ శ్రీమతి పద్మినీలది కులాంతర ప్రేమ వివాహం. దామోదర్ ఉస్మానియా యూనివర్సిటీలో బీటెక్(సివిల్ ఇంజనీరింగ్) చదివే సమయంలో తనతోపాటు చదువుకునే క్లాస్‌మేట్ అయిన నిజామాబాద్ జిల్లాకు చెందిన ఓ మిత్రుడి ఇంటికి తరచూ వెళ్లేవారు. ఆ సమయంలో స్నేహితుడికి కజిన్ అయిన పద్మినితో దామోదర్‌కు పరిచయమైంది. తరచుగా కలుస్తూ ఉండడం వల్ల వారి స్నేహం కాస్త ప్రేమగా మారింది. ఈ తరుణంలో వీరిద్దరూ వివాహం చేసుకోవాలనుకున్నారు. దామోదర్, పద్మినీలిద్దరివి వేర్వేరు కులాలు. ఇరువైపులా కుటుంబాలు ఒప్పుకోకవడంతో 1986-87లో వీరిద్దరూ వివాహం చేసుకున్నారు. వీరికి 1994లో త్రిష అనే అమ్మాయి జన్మించింది.

- జోగిపేట, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి)

ఒక్కటైన జర్నలిస్టులు..



క్రాంతికిరణ్ పద్మావతి దంపతులు

అందోలు మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, పద్మలది ప్రేమ వివాహమే. క్రాంతికిరణ్ 2000-01 సంవత్సరంలో జెమిని/తేజ ఛానెల్‌లో జర్నలిస్టుగా పనిచేస్తున్న సమయంలో అనంతరపురం జిల్లా సోమందేపల్లికి చెందిన పద్మావతి ట్రైనీ జర్నలిస్టుగా చేరారు. క్రాంతికిరణ్‌కి పద్మతో వృత్తిపరమైన పరిచయం ఏర్పడింది. అదే సమయంలో 24 గంటల న్యూస్ చానెల్ ప్రాంభమైంది. ఈ సమయంలో క్రాంతికిరణ్ అందులో చేరగా, ఆయన సలహా, సూచన మేరకు పద్మావతి కూడా చేరారు. ఇలా వీరి మధ్య వృత్తిపరమైన పరిచయం కాస్తా సన్నిహితమై ప్రేమగా మారింది. వీరిద్దరూ వివాహం చేసుకుందామనుకున్నప్పటికీ ఇద్దరి కులాలు వేర్వేరు కావడంతో కొంతకాలం తర్జనభర్జన పడ్డప్పటికీ, ఇరువైపులా పెద్దలను ఒప్పించి మరీ 2006లో ఆదర్శ వివాహం చేసుకున్నారు. వీరికి 2011లో అశాంక్ అనే అబ్బాయి జన్మించాడు.

- జోగిపేట, ఫిబ్రవరి13 (ఆంధ్రజ్యోతి)

ఎల్లలుదాటి... వివాహమాడి



ప్రకాశ్‌రెడ్డి, యూకోసై దంపతులు

గుమ్మడిదల మండలం అనంతారం గ్రామానికి చెందిన విప్ప ప్రకాశ్‌రెడ్డి బీటెక్ ఎంఎస్ పూర్తి తీసుకుని అమెరికాలోని కాలిఫోర్నియాలో ఒరాకిల్ సంస్థలో మేనేజర్ స్థాయి ఉద్యోగం చేస్తున్నాడు. అదే సంస్థలో జపాన్ దేశం టోక్యో నగరానికి చెందిన యువతి యూకోసై విధులు నిర్వహిస్తుంది. ఇద్దరి విధులు నిర్వహణలో ఒకరినొకరు పరిచయం అయ్యారు. ఆ పరిచయం కాస్త ప్రేమగా మారి పెళ్లికి దారితీసింది. యూకోసై తన ప్రకాశ్‌రెడ్డితో పెళ్లికి తన తల్లిదండ్రులను ఒప్పించారు. ప్రకాశ్‌రెడ్డి వారి తల్లిదండ్రులకు ప్రేమ విషయం చెప్పగా కాస్త తటపటాయించిన చివరికి పెళ్లికి ఒప్పించారు. తెలుగు సంప్రదాయ పద్ధతులతో 2013 మే 30న సికింద్రాబాద్‌లోని ఓ ఫంక్షన్‌హాల్‌లో వారి పెళ్లయింది. పెళ్లికి యువతి కుటుంబ సభ్యులు సైతం హాజరై ఆశీర్వదించారు. ప్రస్తుతం ఇద్దరూ అమెరికాలో ఉద్యోగం చేస్తుండగా, వారికి ఒక కుమారుడు. సమయం దొరికినప్పుడు స్వగ్రామం వచ్చి కుటుంబసభ్యులతో గడిపి వెళ్తారు.

- గుమ్మడిదల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి)

పోరాటమే ఇద్దరినీ కలిపింది



పల్లా రాజేశ్వర్‌రెడ్డి, నీలిమ దంపతులు

కులాలు వేరే అయినా బాసలు ఒక్కటయ్యాయి. సమాజం పట్ల వారిరువురిలో మెదలిన భావాలు ఏకీభవించాయి. భిన్న మనస్తత్వాలున్నా ఒక్కటిగా మారి వెంటనడిచేలా చేశాయి. ఓవైపు చదువులో రాణిస్తూనే విద్యార్థి ఉద్యమాలలో కీలకభూమిక పోషిస్తూ పోరాటాలు చేస్తున్న సందర్భంలో ఏర్పడిన పరిచయం స్నేహంగా మారింది. తదుపరి ప్రేమకు బీజం పడి నాలుగేళ్లపాటు ప్రేమ ప్రయాణం కొనసాగించారు. ఏడడుగులు వేసి మూడుముళ్ల బంధంతో ఒకటయ్యారు. తమ ప్రేమను తల్లిదండ్రులు నిరాకరించినా వారిని మెప్పించి, ఒప్పించి నిలబడ్డారు. ఒకరు రాజకీయంలో బిజీగా గడుపుతూ, మరొకరు విద్యాసంస్థల నిర్వహణ బాధ్యతలు నిర్వర్తిస్తూ ఎంతోమంది విద్యాకుసుమాలను విరబూయిస్తున్నారు. వారే జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి - నీలిమ దంపతులు.

నేనే ప్రపోజ్ చేశా : పల్లా రాజేశ్వర్‌రెడ్డి

నేను ఉస్మానియా యూనివర్సిటీలో ఎంఎస్‌సీ పీహెచ్‌డీ, నీలిమ జేఎన్‌టీయూలో బీటెక్ థర్డ్ ఇయర్ చదువుతుండగా ఎస్ఎఫ్ఐ ఆర్గనైజేషన్‌లో పనిచేశాం. విద్యారంగ సమస్యలపై ఉద్యమిస్తున్న సమయంలో ఇద్దరి మధ్య పరిచయం ఏర్పడింది. సమాజం పట్ల కలిగిన భావాలు ఏకీభవించడం, ఇద్దరి లక్ష్యం ఒక్కటిగా ఉండటంతో ప్రేమకుదారి తీసింది. నేనే ఫస్ట్ నీలిమకు లవ్ ప్రపోజ్ చేయగా అంగీకరించింది. వివాహం చేసుకునేందుకు నిర్ణయించుకున్నప్పటికీ ఇద్దరి కులాలు వేరే కావడంతో పెద్దలు కొంత మేర నిరాసక్తత కనబరిచారు. ఇద్దరం ఇష్టపడ్డందున తల్లిదండ్రులు ఒప్పుకునేంత వరకు వేచి చూశాం. నాలుగేళ్ల పాటు ప్రేమ ప్రయాణం సాగింది. ఇప్పటిలాగా సెల్‌ఫోన్లు, వాట్సాప్ చాటింగ్‌లు ఏవీ లేనందున గ్రీటింగ్ కార్డుల ద్వారా మా అభిప్రాయాలు, అనుభూతిని పంచుకునేవాళ్లం. 1991లో ఖమ్మంలో స్టేజ్‌మ్యారేజ్ ద్వారా పూలదండలు మార్చుకున్నాం. నన్ను అర్థం చేసుకుని నా ప్రతీ విజయంలో వెన్నంటి ఉండి ప్రోత్సహిస్తున్న నీలిమ నాకు నిజంగా దేవుడు ఇచ్చిన బహుమతే. నాటి కాలం ప్రేమలో నమ్మకం, స్వచ్ఛత ఉండేది. కానీ ప్రస్తుతం కొంతమంది యువత ప్రేమ పేరిట అఘాయిత్యాలకు పాల్పడటం కలిచివేస్తుంది. మనిషికి ప్రేమ ఎంత ముఖ్యమో చదవడం, తల్లిదండ్రులను గౌరవించడం, జీవితంలో సెటిల్ అవడమూ అంతే ముఖ్యం. ప్రతీ వ్యక్తి ఎదుగుదల ప్రోగ్రెసివ్‌గా ఉండాలి. ప్రేమ కోసం కుటుంబాన్ని కన్విన్స్ చేయండి. ఇతరులకు ఎలాంటి సమస్యగా మారకుండా ఎదిగి ఆదర్శంగా నిలబడాలి. ఆత్మహత్యలు, అఘాయిత్యాలకు పాల్పడకూడదు. అప్పుడే ప్రేమ బ్రతుకుతుంది. మీరూ నిలబడతారు.

రాజు అని పిలవడమంటేనే నాకు ఇష్టం : నీలిమ

మా మధ్య స్నేహం చిగురించిన నాటి నుంచి నేను ఆయనను రాజు అనే పిలుస్తాను. అలా పిలవడమంటేనే నాకు చాలా ఇష్టం. ఆయన దొరకడం నా అదృష్టం. రాజు పర్‌ఫెక్ట్ మ్యాన్. నాయకత్వ లక్షణాలతో పాటు సేవాగుణాలు ఎన్నో ఉన్నాయి. పట్టువీడని విక్రమార్కుడిలా అనుకున్న పని సాధించిపెడతాడు. నేను అండగా ఉన్నానని రాజు చెప్పడం కన్నా నాకు ఆయన తోడుగా ఉండటం గర్వకారణం.

- చేర్యాల, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి)

ప్రేమికులకు బాసటగా నిలిచిన న్యాయవాది



న్యాయవాది వేణుగోపాలరావు

సంగారెడ్డి రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మెదక్ జిల్లాలో ప్రేమికులకు బాసటగా నిలిచిన న్యాయవాది వేణుగోపాలరావు. నేడు ప్రేమికుల దినోత్సవం సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. ప్రేమించడం తప్పుకాదని కానీ, ప్రేమికులు సాధ్యమైనంత వరకు పెద్దలను ఒప్పించే ప్రయత్నం చేయాలన్నారు. ప్రేమ విషయం పెద్దలకు చెప్పే ధైర్యం లేకపోతే ప్రేమించడమే వ్యర్థమని హితవు పలికారు. అమ్మాయిలకు వివాహ వయస్సు 17 ఏళ్లు నిండి 18 సంవత్సరాలు రాగానే పెళ్లి చేసుకుంటున్నారని, కానీ వివాహ వయస్సు చట్ట ప్రకారం 18 ఏళ్లు పూర్తయి 19 ఏళ్లు వచ్చి ఉండాలన్నారు. అబ్బాయిలకు 21 ఏళ్లు పూర్తయి ఉండాలని సూచించారు. ప్రేమ సమస్యలను ఎదుర్కొంటున్న యువతీయువకులు, వారి తల్లిదండ్రులు తనను సంప్రదిస్తే ఎలాంటి ఖర్చు లేకుండా ఉచిత న్యాయ సహాయం అందిస్తానని వేణుగోపాలరావు తెలిపారు.

అద్దె ఇంట్లో పరిచయమై.. వివాహ బంధంతో ఒక్కటై



మంత్రి దామోదర్ - పద్మిని దంపతులు

అద్దె ఇంట్లో మొదలైన వారి పరిచయం... ప్రేమకు, ఆ తరువాత పెళ్లికి దారి తీసింది. ప్రేమ పెళ్లితో పాటు రాజకీయం.. ప్రజాసేవ లోనూ కలిసి నడుస్తున్న దంపతులే తూర్పు నిర్మల - జగ్గారెడ్డి. 1985లో సంగారెడ్డి పట్టణంలో రామ్‌నగర్‌లో ఎదురెదురుగా అద్దె ఇళ్లల్లో ఉంటుండగా తొలిచూపులు కలిశాయి. మునిపల్లి మండలం తాటిపల్లికి చెందిన నిర్మల రామ్‌నగర్‌లో ఉంటూ బీఎస్సీ నర్సింగ్ కోర్సు చదివే వారు. జగారెడ్డి రాజకీయంగా అడుగులు వేసిన తొలినాళ్ల నుంచే వారి ప్రేమ ప్రయాణం మొదలైంది. సుదీర్ఘంగా 13 ఏళ్ల పాటు వారి ప్రేమ కొనసాగింది. జగ్గారెడ్డి సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్‌గా ఉండగా, నిర్మల స్టాఫ్‌నర్సుగా ఉన్న సమయంలో 1998లో వారు వివాహం చేసుకున్నారు. వీరికి కూతురు జయారెడ్డి, కుమారుడు భరత్ సాయిరెడ్డి ఉన్నారు. జగ్గారెడ్డి ఎమ్మెల్యేగా మూడుసార్లు ప్రభుత్వ విప్‌గా సేవలందించారు. నిర్మలారెడ్డి స్టాఫ్‌నర్సుగా దాదాపు 15 ఏళ్ల పాటు విధులు నిర్వహించారు. ఆ తర్వాత జగ్గారెడ్డి ప్రోత్సాహంతో నిర్మలారెడ్డి రాజకీయాల్లోకి అరంగ్రేటం చేశారు. రాజకీయ ప్రయాణంలో ఇద్దరు ఒకరికొకరు తోడుగా కలిసి ప్రయాణిస్తున్నారు. జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా పనిచేస్తున్న నిర్మలారెడ్డి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కొనసాగుతున్న జగ్గారెడ్డి సహకారంతో ఇటీవల టీజీఐఐసీ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టి ప్రజాసేవలోనూ ముందున్నారు.

- సంగారెడ్డి రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి)

ఆదర్శ ప్రేమ వివాహాల వేదిక భూంపల్లి

విప్లవోద్యమాలకు వేదికైన అక్బర్‌పేట - భూంపల్లి మండలంలోని భూంపల్లి గ్రామం ప్రేమ వివాహాలకు పెట్టింది పేరు. ఆ గ్రామంలో విప్లవ పార్టీలు 40 మందికి ప్రేమ, ఆదర్శ వివాహాలను జరిపించింది. విప్లవ పార్టీలు చేసిన చైతన్యంతో ఆ కుటుంబాలు అన్యోన్యంగా కలిసిమెలిసి జీవిస్తున్నాయి.



కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి : బోయ శ్రీనివాస్ - సుజాత

దేశంలో కులాలు మతాలు అంతరించి పోవడాకే ప్రేమ వివాహాలను చేసుకున్నాం. ప్రస్తుతంగా మేముమిద్దరం ఆదర్శంగా జీవిస్తున్నాం. నిచ్చెన మెట్ల వ్యవస్థను రూపుమాపడానికి కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి. ప్రేమ వివాహాలతో వరకట్న వేధింపులు ఉండవు. పేద కుటుంబాలకు కట్నమిచ్చే బాధలు ఉండవు.

అన్యోన్యంగా జీవిస్తున్నాం : పాపని నాగరాజు - రేణుక



కొంతమందిలో ప్రేమ వివాహాలు చివరిదాక ఉండవని, మధ్యలో విడిపోవడం జరుగుతుందనే అభిప్రాయం ఉంటుంది. కానీ మేము కులాంతర వివాహం చేసుకుని అన్యోన్యంగా జీవిస్తున్నాం. ప్రేమ వివాహాలను చేసుకోవడం ద్వారా ఒకరిని ఒకరూ త్వరగా అర్థం చేసుకోవడం జరిగింది.

- మిరుదొడ్డి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి)

జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీలకు సిద్దిపేట క్రీడాకారిణి



బొంగోని రాణి

గజ్వేల్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి) : జాతీయస్థాయి సీనియర్ మహిళా కబడ్డీ పోటీలకు సిద్దిపేట క్రీడాకారిణి బొంగోని రాణి ఎంపికయ్యారు. సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆరేళ్లుగా అనేక రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొంటూ ప్రతిభ కనబర్చింది. దీంతో పాటు రాష్ట్ర స్థాయి ట్రయల్స్‌కు ఎంపికయ్యారు. ఈ క్రమంలో బుధవారం జరిగిన ఫైనల్ ఎంపికల్లో సత్తా చాటి జాతీయ స్థాయికి ఎంపికైయ్యారు. ఈ నెల 14 నుంచి 18వరకు హర్యానా రాష్ట్రంలో జరిగే జాతీయ స్థాయి కబడ్డీ క్రీడా పోటీల్లో పాల్గొనున్నారు. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి, అధ్యక్షుడు ఎన్‌సీ సంతోష్‌కుమార్, తదితరులు రాణిని అభినందించారు.

అప్పులోళ్ల వేధింపులతోనే భర్త ఆత్మహత్య

- సీసీ ఫుటేజీ ఆధారంగా విచారణ జరపాలి
- పోలీస్ స్టేషన్‌లో మృతుని భార్య ఫిర్యాదు

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): సాయిదీప్ సూపర్ మార్కెట్ అధినేత మల్లికార్జున రమేష్ ఆత్మహత్యకు అప్పుల వేధింపులే కారణమని మృతుని భార్య గాయత్రి ఆరోపించారు. ఈ మేరకు గురువారం పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈనెల 11న ఉదయం 7 గంటల ప్రాంత్రంలో ఇంట్లోంచి షాప్‌కు వెళ్లాడని, అక్కడికి అప్పులు ఇచ్చిన వాళ్లు వచ్చి బెదిరించారని, దాంతో మనస్తాపనానికి గురై ఉరివేసుకుని మృతిచెందాడని తెలిపారు. షాపునకు వచ్చి వేధించిన వారి వివరాలు సీసీ కెమెరాల్లో రికార్డు అయ్యాయని, విచారణ జరిపి చర్యలు తీసుకొని, న్యాయం చేయాలని ఫిర్యాదులో కోరినట్లు గాయత్రి తెలిపారు. ఈ విషయంలో పట్టణ సీఐ నాగరాజును సంప్రదించగా మృతిపై కేసు నమోదు చేశామని, దర్యాప్తు నడుస్తోందన్నారు.

చిరుత సంచారంతో భయం.. భయం

రామాయంపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): ఇటీవలే ఓ చిరుత రోడ్డు ప్రమాదంలో చనిపోయిందనుకుంటే.. మరో చిరుత ప్రత్యక్షమైంది. అంతేకాదు పశువుల పాకలో కట్టేసిన ఓ లేగ దూడను చంపి తినేసింది. ఈ ఘటన రామయంపేట మండల పరిధిలో బుధవారం అర్ధరాత్రి చోటుచేసుకున్నది. వివరాల్లోకెళ్తే.. మండలంలోని లక్ష్మాపూర్ గ్రామానికి చెందిన రైతు దాసరి ఎల్లయ్య రోజులానే బుధవారం సాయంత్రం పొలం వద్ద పశువులను కట్టేసి ఇంటికి వచ్చాడు. ఉదయం వెళ్లి చూసేసరికే పశువుల పాకలో ఓ లేగ దూడ చనిపోయి ఉంది. ఫారెస్ట్ సిబ్బంది ఘటనా స్థలికి చేరుకుని చిరుత ఆనవాళ్లు ఉన్నట్లు తేల్చారు. కొద్ది రోజులుగా ప్రశాంతంగా ఉన్న ఈ ప్రాంతంలో చిరుత సంచారం రైతులు, కూలీల్లో గుబులు పట్టుకుంది. దీంతో అడవిలో కట్టెలు, సీజనల్ పండ్ల సేకరణకు వెళ్లాలంటేనే జంకుతున్నారు. కాగా, 4వ తేదీన చేగుంట మండల పరిధి వల్లూరు హైవేపై జరిగిన ప్రమాదంలో చిరుత ప్రాణాలొదిలిన విషయం విదితమే. వారం వ్యవధిలోనే రామాయంపేట మండలంలో మరో చిరుత పశువులపై దాడులకు తెగబడింది.

వేసవి వేళ.. రక్త దాతలకు పిలుపు

- ఎండాకాలంలో రక్త నిల్వల కొరత ఏర్పడే అవకాశం
- గట్టెక్కేందుకు దాతల సహకారం అవసరం
- ముందుకొస్తేనే బాధితులకు ఉపశమనం



రక్తదానం చేస్తున్న దాతలు(ఫైల్)

సంగారెడ్డి అర్బన్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ప్రాణాపాయస్థితిలో ఉన్న వారికి రక్తం కావాలంటే ఇతరుల నుంచి సేకరించాల్సిందే. రోడ్డు ప్రమాదాలు, ఇతర సంఘటనలు జరిగినప్పుడు రక్తస్రావం ఎక్కువ జరిగి ఎందరో ప్రాణాలు పోగొట్టుకుంటున్నారు. వేసవిలో రక్త నిల్వలకు కొరత ఏర్పడే అవకాశం ఉన్నది. ఇంతటి ప్రాముఖ్యత రక్తానికి ఉన్న నేపథ్యంలో దాతలు రక్త దానం చేసేందుకు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

దంచికొడుతున్న ఎండలు

వేసవి కాలం పూర్తిగా రాకున్నా.. ఇప్పటినుంచే ఎండలు దంచుకొడుతున్నాయి. వాస్తవానికి వేసవి కాలంలో రక్తదానం చేసేందుకు దాతలతో పాటు ఇతరులు ఆసక్తి చూపరు. ఈ నేపథ్యంలో సర్కారు బ్లడ్ బ్యాంక్‌ల్లో రక్త నిల్వల కొరత ఏర్పడే అవకాశం లేకపోలేదు. ఈ క్రమంలో దాతలు ముందుస్తుగా వచ్చి రక్త దానం చేస్తే తప్పా వేసవి కాలంలో రక్త నిల్వల నుంచి గట్టెక్కే పరిస్థితి ఉండదు.

ఏడాదిలో మూడుసార్లు చేయొచ్చు

ప్రతీ మనిషి ఏడాదిలో మూడుసార్లు (90 రోజుల కోసారి) రక్తాన్ని దానం చెయొచ్చు. రక్తదానం చేసే వ్యక్తి 45 కిలోలకుపైగా బరువుతో పాటు 18-55 ఏళ్ల వయస్సు కలిగి ఉన్న వ్యక్తులు చేసేందుకు అర్హులు. సర్కారు బ్లడ్ బ్యాంక్‌లో ఎప్పుడైనా రక్తం దానం చేయవచ్చు. ఎవరు రక్తం దానం చేసిన సర్టిఫికెట్ జారీ చేస్తారు. ఆ సర్టిఫికేట్ ఉన్న వ్యక్తి కుటుంబసభ్యులకు ఎప్పుడు రక్తం అవసరమున్నా ఉచితంగా ఇస్తారు.

సంగారెడ్డి జీజీహెచ్‌లో బ్లడ్ బ్యాంక్

సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రితో పాటు వివిధ ప్రభుత్వ ఆస్పత్రుల్లో వేసవిలో ఏర్పడే ఈ రక్త నిల్వల కొరతను అధిగమించేందుకు దాతల సహకారం అవసరం. నారాయణఖేడ్, జహీరాబాద్ ఏరియా ఆస్పత్రుల్లో బ్లడ్ స్టోరేజీ సెంటర్లున్నా..అక్కడికి కూడా ఇక్కడి నుంచే రక్తం యూనిట్లను సరఫరా చేయాల్సి రావడంతో రక్త నిల్వల కొరత సమస్య పెరిగే అవకాశం ఉంటుంది. సంగారెడ్డిలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి బ్లడ్ బ్యాంక్ నుంచి నిత్యం సుమారు 10 యూనిట్ల రక్తాన్ని ఇతరులకు ఎక్కించేందుకు తీసుకెళ్తుంటారు. 450 పడకలు కలిగిన ప్రతీనెల 400 యూనిట్ల రక్తం బ్లడ్ బ్యాంక్‌లో అవసరం ఉంటుంది. పాజిటివ్ గ్రూపు బ్లడ్ కంటే నెగటివ్ గ్రూపు యూనిట్ల రక్తం తక్కువగా అందుబాటులో ఉంటుందని సిబ్బంది పేర్కొంటున్నారు. ఈ క్రమంలో రక్తదానం చేసేందుకు దాతల సహకారం అవసరం.

దాతలు ఉదారంగా స్పందించాలి



రక్తదానం ప్రాణ దానంతో సమానం. రక్తదానంపై ప్రజలు అపోహలు వీడి దానం చేసేందుకు ముందుకు రావాలి. ఉదారంగా స్పందిస్తేనే బాధితులకు అవసరమయ్యే రక్త నిల్వలు అందుబాటులోకి వస్తాయి. యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ఉద్యోగులు విరివిగా రక్తదానం చేసేందుకు చొరవ చూపాలి. వేసవిలో రక్తనిల్వల కొరత ఏర్పడకుండా దాతలను ముందస్తుగా సమీకరించి పూర్తిస్థాయిలో కొరత లేకుండా చర్యలు తీసుకుంటాం.

- డాక్టర్ జి.అనిల్‌కుమార్, సూపరింటెండెంట్, జీజీహెచ్, సంగారెడ్డి

అట్టహాసంగా పాలిటెక్నిక్ క్రీడలు ప్రారంభం

- మూడు రోజులపాటు రాష్ట్ర స్థాయి పోటీల నిర్వహణ



క్రీడాజ్యోతిని వెలిగిస్తున్న డైరెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ప్రొఫెసర్లు, విద్యార్థులు

సిద్దిపేట రూరల్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి) : ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ పాలిటెక్నిక్ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలకు సిద్దిపేట రూరల్ మండలం తోర్నాల వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల వేదికైంది. 2015లో ఏర్పాటు చేసిన ఈ కళాశాలలో తొలిసారిగా రాష్ట్రస్థాయి పోటీలు నిర్వహించడం విశేషం. మూడు రోజులపాటు కొనసాగనున్న క్రీడా పోటీలను ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం డీన్, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాలల డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ వేణుగోపాల్‌రెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ క్రీడల్లో కంపాసాగర్, పాలెం, మాల్తుమ్మెద, జోగిపేట, తోర్నాల, రుద్రూరు, మధిర, కంది, జమ్మికుంట, బసంతపూర్, నారాయణపేట కళాశాలల జట్లు పాల్గొంటున్నాయి. ప్రతీ కళాశాల నుంచి 20 నుంచి 25 మంది క్రీడకారులు మొత్తం 211 మంది విద్యార్థులు హాజరయ్యారు. వాలీబాల్, టేబుల్ టెన్నిస్, క్యారమ్స్, త్రోబాల్, టెన్నికాయిట్, రన్నింగ్, జావలిన్ త్రో క్రీడలను నిర్వహించనున్నారు. అలాగే వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీలు నిర్వహించనున్నారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ముగ్గుల పోటీలు, పాటలు, నృత్య పోటీలు నిర్వహించనున్నట్లు నిర్వహకులు తెలిపారు. ఈ సందర్భంగా వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఒక కళాశాల విద్యార్థి మరో కళాశాలలకు వెళ్లడం వల్ల విద్యార్థుల్లో స్నేహం భావం ఏర్పడుతుందని తెలిపారు, క్రీడలలో గెలుపు, ఓటములు సహజమన్నారు. విద్యార్థి దశ నుంచే క్రీడల్లో నైపుణ్యంపై దృష్టి సాదించాలన్నారు. అనంతరం పాలిటెక్నిక్ కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శ్రీదేవి మాట్లాడుతూ రాష్ట్రస్థాయి క్రీడలను తోర్నాల కళాశాలలో నిర్వహించడం గర్వకారణమని, ఈ క్రీడా పోటీలను ఘనంగా నిర్వహించేందుకు పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేశామన్నారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారులు కళశాలకు, అధికారులకు స్వాగతం చెప్పారు. ఈ కార్యక్రమంలో మధ్య మండల వ్యవసాయ ఉప సంచాలకులు డాక్టర్ ఉమారెడ్డి, యూనివర్సిటీ క్రీడా పరిశీలకులు డాక్టర్ సురేష్, జిల్లా వ్యవసాయ అధికారి టి.రాధిక తదితరులు పాల్గొన్నా

పుకార్లను నమ్మబోం.. అపోహలకు తావివ్వం

సమష్టిగా ఆలయాల అభివృద్ధికి కృషి : మోతే గ్రామస్థుల తీర్మానం

దుబ్బాక, పిబ్రవరి13(ఆంధ్రజ్యోతి) : తమ గ్రామం ఇక నుంచి ఆధ్యాత్మిక క్షేత్రంగా వెలుగొందేలా, ఎలాంటి అపోహలకు తావివ్వబోమని, పుకార్లను, మూఢవిశ్వాసాలను నమ్మబోమని, మానవత్వాన్ని విరబూసేలా సమష్టిగా ఉంటామని అక్బర్‌పేట- భూంపల్లి మండలంలోని మోతే గ్రామస్థులు గురువారం ఏకగ్రీవ తీర్మానం చేశారు. 'ఆంధ్రజ్యోతి'లో 'పుకార్ల మోతే' శీర్షికన బుధవారం వెలువడిన కథనంతో స్పందించిన దుబ్బాక సీఐ శ్రీనివాస్, అక్బర్‌పేట-భూంపల్లి ఎస్ఐ హరీష్ గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో కనువిప్పు కార్యక్రమం ద్వారా అవగాహన నిర్వహించిన విషయం తెలిసిందే. మాజీ సర్పంచు శ్రీనివాస్, పెద్దలు మోతే నర్సయ్య, బైండ్ల రాములు, నాగభూషణం, చుక్క సత్తయ్యతోపాటు పలువురి ఆధ్వర్యంలో గురువారం ఉదయం మోతేలో గ్రామసభను నిర్వహించారు. గ్రామంలోని రెండు ఆలయాల పూజారుల సమక్షంలో పలు అంశాలపై చర్చించారు. రెండు ఆలయాల అభివృద్ధికి సమష్టిగా కృషి చేస్తామన్నారు. ఇకపై అపోహలు ఉండవని, తాము ఎలాంటి పుకార్లను నమ్మబోమన్నారు. ఆలయాల పవిత్రతను కాపాడే విధంగా గ్రామస్థులమంతా పనిచేస్తామని తీర్మానం చేశారు. గ్రామంలోని వేంకటేశ్వరాలయం కోనేరు పునర్‌నిర్మాణం చేయాలని, గ్రామ నడిమి కంటంలో బొడ్డురాయి ఏర్పాటు చేయడంతోపాటు ఆలయాలను అభివృద్ధి చేసుకోవాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పురోహితుడు రాంమూర్తి శర్మ మాట్లాడుతూ గ్రామంలో పూజారుల మధ్య వర్గపోరు ఉండదని, తాము దైవసేవలో, గ్రామసేవలో ఉంటామని స్పష్టంచేశారు. గ్రామంపై వచ్చిన కథనాలను తీవ్రంగా ఖండిస్తున్నామని రాంమూర్తిశర్మ, మాజీ సర్పంచు శ్రీనివాస్ తెలిపారు.

మొక్కలతో పర్యావరణానికి మేలు

● ఉపాధిహామీ స్పెషల్ కమిషనర్ ఫజియాల్ల

కంది, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : వన మహోత్సవంలో భాగంగా నాటిన మొక్కలన్నీ బతికితేనే పర్యావరణానికి మేలు జరుగుతుందని ఉపాధిహామీ స్పెషల్ కమిషనర్ ఫజియాల్ల అన్నారు. గురువారం మండలంలోని చేర్యాల, కలివేముల, కాశీపూర్ గ్రామాల్లోని నర్సరీలను, కమ్యూనిటీ, హర్టికల్చర్ ప్లాంటేషన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండలను దృష్టిలో ఉంచుకుని మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఉపాధిహామి సిబ్బంది సూచించారు. మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే ఉపేక్షించేదిలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి నర్సింహరావు, అడిషనల్ పీడీ బాలరాజు, ఎంపీడీవో శ్రీనివాస్, కార్యదర్శి సుధీర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులను బాలసదనంలో చేర్పిస్తాం

● జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు



చిన్నారులను పరామర్శిస్తున్న అధికారులు

మెదక్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : తల్లిదండ్రుల మృతితో అనాథలైన ఇద్దరి బాలికలను సంగారెడ్డిలోని బాలసదనం ఆశ్రమంలో చేర్పిస్తామని జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు స్పష్టం చేశారు. ఈ నెల 7న మండలంలోని కేరూర్ గ్రావనిఇకి చెందిన భూదెమ్మ అనారోగ్యంతో మృతి మృతిచెందడం, గతంలో ఆమె భర్త కూడా మృతిచెందడంతో వారి ఇద్దరి కూతుర్లు భాగ్య, భార్గవి అనాథలయ్యారు. దీంతో కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు గురువారం అధికారులు ఆ చిన్నారులను పరామర్శించి చిన్నారుల బంధువుల నుంచి వివరాలను సేకరించారు. ఈ చిన్నారులకు మిషన్‌వాత్సల్య పథకం ద్వారా నెలకు రూ.4 వేలు అందిస్తామని, వారం రోజుల్లో బాలసదనం ఆశ్రమంలో చేర్పిస్తామని అధికారులు తెలిపారు.

గ్రంథాలయాల్లో సౌకర్యాలు కల్పిస్తాం

● సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య



పుస్తకాలను పరిశీలిస్తున్న గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య

నారాయణఖేడ్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): విద్యార్థులు, పాఠకులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జిల్లాలోని అన్ని గ్రంథాలయాల్లో సౌకర్యాలు కల్పిస్తామని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య అన్నారు. నారాయణఖేడ్‌లోని శాఖ గ్రంథాలయాన్ని డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డితో కలిసి గురువారం తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడి సౌకర్యాలు, సమస్యల గురించి తెలుసుకున్నారు. ఆయన వెంట డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖరరెడ్డి, రాయికోడ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగదీశ్వర్, నాయకులు సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం

● సంగారెడ్డి జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జ్యోతి



ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తున్న అధికారులు

సంగారెడ్డి రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : పౌష్టికాహారంతోనే ఆరోగ్యం పదిలంగా ఉంటుందని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి జ్యోతి అన్నారు. సంగారెడ్డిలో ఏపీఎంలకు గురువారం నిర్వహించిన శిక్షణ శిబిరంలో ఆమె మాట్లాడారు. ఆరోగ్యమే మహా భాగ్యమన్నారు. ప్రతి ఒక్కరూ పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి జంగారెడ్డి, బాలరాజ్, డీపీఎంలు రవిశేఖర్, విశ్వేశ్వర్, మారితి, మల్లేశ్, కొమురయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలు చేయాలని ఆందోళన



పత్తి కొనుగోలు కేంద్రం వద్ద ఆందోళన చేస్తున్న రైతులు

మనూరు, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): పత్తి విక్రయానికి రైతులకు తిప్పలు తప్పడం లేదు. మనూరు మండలంలోని పత్తి కొనుగోలు కేంద్రాన్ని మూసి వేయడంతో ఇక్కడి రైతులు రాయికోడ్ మండలంలోని పత్తి మిల్లుకు ఐదు రోజుల క్రితం పత్తిని తీసుకెళ్లారు. మిల్లువారు ఇవాళ, రేపు అంటూ పత్తిని కొనుగోలు చేయడంలేదు. దీంతో గురువారం రైతులు మిల్లు ఎదుట ఆందోళనకు దిగారు. పత్తిని తీసుకువెళ్లిన వాహనాల కిరాయి రోజురోజుకు పెరగడంతో తమకు తీవ్రనష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి పత్తిని కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు.



అర్థాంతరంగా నిలిచిన సమీకృత భవన నిర్మాణ పనులు



కాళ్లకల్‌లో పిల్లర్ల స్థాయిలో నిలిచిన మైనార్టీ భవనం పనులు

నిధులు రాక.. నిలిచిన పనులు

మనోహరాబాద్ ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): మనోహరాబాద్ మండల కేంద్రంలో గత ప్రభుత్వం 2022లో రూ.5 కోట్లతో నూతనంగా సమీకృత (ఐఎమ్‌వోసీ) భవనానికి శ్రీకారం చుట్టింది. ఈ పనులు అప్పటి మంత్రి హరీశ్‌రావు ప్రారంభించారు. దీంతోపాటు అనేక నూతన భవనాల నిర్మాణం చేపట్టారు. అయితే కాంట్రాక్టర్లకు బిల్లులు అందకపోవడం, నిధులు సరిపోకవడంతో వారు మధ్యలోనే పనులు నిలిపి వేశారు. కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వమైనా పనుల పూర్తికి చర్యలు తీసుకుంటుందేమోనని ప్రజలు ఎదురుచూస్తున్నారు. అలాగే కాళ్లకల్ గ్రామంలో మైనార్టీ భవనానికి గత ప్రభుత్వ హయాంలో రూ.10 లక్షలు మంజూరుకాగా, ముందుగా రూ.5 లక్షల ఎల్‌వోసీ అందజేశారు. మిగతావి పనులు పూర్తయిన తరువాత ఇస్తామని తెలుపడంతో కాంట్రాక్టర్ ఆ మేరకు పనులు చేశాడు. ఆ తరువాత ఒక్క రూపాయి కూడా రాకపోవడంతో సదరు కాంట్రాక్టర్ మూడేళ్లకు పైగా బిల్లుల కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. అనేక భవనాల పనుల పరిస్థితి ఇలాగే ఉంది. పనులు నిలిచిన భవనాల పనులకు సంబంధించి కాంట్రాక్టర్లకు బిల్లులు రాక, తెచ్చిన అప్పులకు మిత్తిలు కట్టలేక చావే శరణ్యమంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే పెండింగ్ బిల్లులను విడుదల చేసి తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధం

● రాజకీయ నేతలకు అవగాహన, అధికారులకు శిక్షణ



జోగిపేట : శిక్షణలో పాల్గొన్న అధికారులు

కొండాపూర్/జోగిపేట/నర్సాపూర్/తూప్రాన్/కంది, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికలకు అధికారులు సర్వం సిద్ధం చేస్తున్నారు. పోలింగ్ కేంద్రాలపై గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్ వివిధ పార్టీల రాజకీయ నాయకులకు అవగాహన కల్పించారు. కందిలోని ఎంపీడీవో కార్యలయ ఆవరణలో జిల్లా ఎన్నికల శిక్షణ అధికారి సంగమేశ్వర్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అందోలు మండల గ్రామపంచాయతీ ఎన్నికలకు నియమితులైన ప్రిసైడింగ్ అధికారులకు స్థానిక నెహ్రూ స్మారక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శిక్షణ ఇచ్చారు. సందేహాలను ఎంపీడీవో రాజేశ్, ఎంఈవో క్రిష్ణ నివృత్తి చేశారు. నర్సాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ఆర్డీవో మహిపాల్ హాజరై పలు అంశాలను వివరించారు. తూప్రాన్ మున్సిపల్ కార్యాలయంలో తూప్రాన్, మనోహరాబాద్, చేగుంట, వెల్దుర్తి, మాసాయిపేట, నార్సింగి మండలాలకు చెందిన 126 మంది స్టేజీ -2 రిటర్నింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చారు. తూప్రాన్ ఆర్డీవో జయచంద్రారెడ్డి హాజరై దిశానిర్దేశం చేశారు.



సంగారెడ్డిలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి

ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఢిల్లీ ఫలితాలే

● బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరిఅంజిరెడ్డి

సంగారెడ్డి రూరల్/రామచంద్రాపురం/హత్నూర/నర్సాపూర్ ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : ఎమ్మెల్సీ ఎన్నికల్లోనూ ఢిల్లీ ఫలితాలే పునరావృతమవుతాయని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. సంగారెడ్డిలోని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, టీచర్ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్కా కొమరయ్యలను గెలిపించి కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలన్నారు. రామచంద్రాపురంలోని తెల్లాపూర్ ఎంబజీలో బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చ అధ్యక్షురాలు శిల్పారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించి బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రఘువీరారెడ్డి, నూకల పద్మారెడ్డి అన్నారు. హత్నూర మండల పరిధిలోని దౌల్తాబాద్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. నర్సాపూర్‌లో ఎమ్మెల్సీ బీజేపీ అభ్యర్థి అంజిరెడ్డికి మద్దతుగా ప్రచారకరపత్రాలను బీజేపీ జిల్లా అధ్యక్షుడు వి.మల్లేశ్‌గౌడ్ విడుదల చేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సాంకేతికతపై అవగాహన పెంచుకోవాలి

రామచంద్రాపురం టౌన్ ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : విద్యార్థులకు పూర్తిస్థాయి సాంకేతికత అందించేందుకు ప్రత్యేకంగా మొబైల్ ల్యాబ్‌లు అందుబాటులోకి తెచ్చారని డీఈవో వెంకటేశ్వర్లు అన్నారు. ఈ మేరకు గురువారం రామచంద్రాపురం బెల్ కాలనీ ప్రభుత్వ పాఠశాలలో సంచారప్రయోగశాలలను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, త్రీడీ ప్రింటింగ్, రోబోటిక్స్, ప్రాబ్లమ్ సాల్వింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. ప్రత్యక్షంగా చూస్తున్నప్పుడే నేర్చుకుంటే గుర్తుండిపోతుందని చెప్పారు. సంచార ప్రయోగశాల బాలలను శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడానికి ప్రయోజనకరంగా మారుతందని తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో పీపీరాథోడ్, ప్రధానోపాధ్యాయుడు రాములు, సిద్దేశ్వర్, బస్సు యాత్ర నిర్వాహకుడు మధులాష తదితరులు ఉన్నారు.

పెండింగ్ స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి

● ఎస్ఎఫ్ఐ జిల్లా బాలికల కన్వీనర్ వాణి

సంగారెడ్డి రూరల్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : పెండింగ్ స్కాలర్‌షిప్, రీయింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా బాలికల కన్వీనర్ వాణి డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం సంగారెడ్డిలో ఆర్డీవో రవీందర్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు లక్ష్మీ, సువర్ణ, మమత, గౌరీ తదితరులు ఉన్నారు.

విద్యుత్ బల్బుల మరమ్మతులకు స్పెషల్ డ్రైవ్

నారాయణఖేడ్,ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): పట్టణంలో పాడైన విద్యుత్ బల్బుల మరమ్మతులకు మున్సిపల్ అధికారులు స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. కమిషనర్ జగ్జీవన్ ఆదేశాల మేరకు గురువారం కాలనీల్లో మున్సిపల్ విద్యుత్ ఇన్‌చార్జి అమర్ కొత్త బల్బులను బిగించారు.

డంపుయార్డుకు వ్యతిరేకంగా నిరసనలు



రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న గ్రామస్థులు

గుమ్మడిదల/నర్సాపూర్, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని ప్యారానగర్ శివారులో డంపుయార్డు ఏర్పాటుకు వ్యతిరేకంగా గుమ్మడిదల మండలంలో ఆందోళనలు కొనసాగుతున్నాయి. గురువారం జేఏసీ కన్వీనర్ చిమ్ముల జైపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో జాతీయ రహదారిపై నిరసన ర్యాలీ నిర్వహించారు. నల్లవల్లి, గుమ్మడిదల గ్రామంలో చేపట్టిన రిలే నిరాహార దీక్ష మూడోరోజు చేరుకున్నాయి. సీపీఎం జిల్లా కార్యదర్శి రాజయ్య సంఘీబావం ప్రకటించారు. కాగా, డంపుయార్డు పనులు ఆపాలని రైతులు కోర్టును ఆశ్రయించగా, భూ సర్వే పూర్తయ్యేవరకు పనులు ఆపాలని స్టే ఇచ్చింది. ఈ మేరకు పనులు నిలిపివేశామని, భూ సర్వేను సైతం ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు తహసీల్దార్ గంగాభవాని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ నాయకులది తప్పుడు ప్రచారం : ఎమ్మెల్యే సునీతారెడ్డి

డంపుయార్డుకు వ్యతిరేకంగా ప్రజల తరఫున పోరాడుతుంటే జీర్ణించుకోలేని కాంగ్రెస్ నాయకులు తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి మండిపడ్డారు. గురువారం సాయంత్రం తన స్వగృహంలో విలేకరులతో మాట్లాడుతూ 2008-09లో ఉమ్మడి రాష్ట్రంలో డంపుయార్డుకు శ్రీకారం చుట్టగా, 2015లో బీఆర్ఎస్ హయాంలో అనుమతులొచ్చాయన్నారు. అయితే ప్రజలు వ్యతిరేకిస్తూ తీర్మానాలు చేయడంతో పనులు ఆపేసినట్లు తెలిపారు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం సమీప గ్రామాల ప్రజలను అరెస్టులు చేసి పనులు ప్రారంభించడానికి కారణమేమిటనీ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలకు ఈ ప్రాంత ప్రజలపై చిత్తశుద్ధి ఉంటే డంపింగ్‌యార్డు ఏర్పాటును విరమింపజేయాలన్నారు. సమావేశంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నయీమొద్దిన్, పార్టీ మండల అధ్యక్షుడు శేఖర్ పాల్గొన్నారు.

రోడ్లను నిర్మించాలంటూ రాస్తారోకో

నారాయణఖేడ్/కల్హేర్, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ హయాంలో మంజూరైన రోడ్లను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో కల్హేర్ మండలం మాసాన్‌పల్లి వద్ద జాతీయ రహదారిపై గురువారం రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ నర్సింహారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు రాంసింగ్, మాజీ అధ్యక్షుడు నారాయణరావు, రైతు సమన్వయ సమితి మాజీ కోఆర్డినేటర్ దుర్గారెడ్డి, ఎంపీపీ మాజీ ఉపాధ్యక్షుడు అంజిరెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ దిలీప్, నాయకులు ప్రశాంత్, వెంకటేశం, పండరీ, గంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలను మభ్య పెట్టేందుకే.. : కాంగ్రెస్

పదేళ్ల అధికారంలో ఉండి రోడ్లను పట్టించుకోకుండా.. అధికారంలో కోల్పోగానే ప్రజలను మభ్య పెట్టడానికి బీఆర్ఎస్ నాయకులు ధర్నాలు, రాస్తారోకోలు చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. గురువారం నారాయణఖేడ్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో సేవాలాల్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రమేష్ చౌహాన్, తదితరులు మాట్లాడుతూ ప్రజలు బీఆర్ఎస్, మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డిని నమ్మే స్థితిలో లేరన్నారు. ఇప్పటికైనా వాస్తవాలు గ్రహించి అభివృద్ధికి సహకరించాలన్నారు. సమావేశంలో నాయకులు సంగన్న, పండరిరెడ్డి, మాణిక్యం, నాగభూషణంరెడ్డి, అశోక్‌రెడ్డి, వినయ్, అంజిరెడ్డి, సంగమేశ్వర్ పాటిల్ పాల్గొన్నారు.

యువత దేశానికి వెన్నెముక

● సంగారెడ్డి ఎస్పీ చెన్నూరి రూపేష్

జహీరాబాద్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి) : యువత దేశానికి వెన్నెముక లాంటి వారని జిల్లా ఎస్పీ చెన్నూరి రూపేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఆచార్య డిగ్రీ కళాలో నిర్వహించిన వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. .

అంకితభావంతో పని చేయాలి

● మెదక్ అదనపు ఎస్పీ మహేందర్

మెదక్ అర్బన్, ఫిబ్రవరి 13(ఆంధ్రజ్యోతి): నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని జిల్లా అదనపు ఎస్పీ మహేందర్ పోలీసు సిబ్బందికి సూచించారు. గురువారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లాలోని అన్ని పీఎస్‌లల్లో కొత్తగా నియామకమైన కానిస్టేబుళ్లకు పలు అంశాలపై శిక్షణ ఇచ్చారు. కార్యక్రమంలో డీసీఆర్‌డీ ఇన్‌స్పెక్టర్ మధుసూదన్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో డెలివరీ బాయ్‌కు గాయాలు

రామచంద్రాపురం, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో స్విగ్గి డెలివరీ బాయ్‌కు తీవ్ర గాయాలైన ఘటన కొల్లూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం రంగారెడ్డి జిల్లా ఇంద్రానగర్ చెందిన హనుమంత్(20) స్విగ్గి డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. రెండు రోజుల క్రితం ఓ ఆర్డర్ రావడంతో తెల్లాపూర్ నుంచి రాజ్‌పుష్ప విల్లాలకు బైక్‌పై బయలుదేరాడు. ఈ క్రమంలో ముందుగా వెళ్తున్న ఓ ట్రక్ ఒక్కసారిగా తెల్లాపూర్‌లోని హెచ్‌పీ పెట్రోల్ బంక్ వైపు మళ్లడంతో వెనకాల వస్తున్న హనుమంతు బైక్ ట్రక్కును ఢీ కొంది. తీవ్ర గాయాల పాలైన అతడిని స్థానికులు చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. చికిత్సకు సంబంధించి ఖర్చులు భరిస్తానని నమ్మబలికిన ట్రక్కు యజమాని చెల్లించకపోవడంతో బాధితుడు గురువారం కొల్లూరు పోలీసులను ఆశ్రయించాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ రవీందర్ తెలిపారు.

సర్వేయర్‌పై దాడి

పాపన్నపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : సర్వేయర్‌పై ఇద్దరు వ్యక్తులు దాడి చేసిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీనివాస్ గౌడ్ కథనం ప్రకారం మండలంలో సర్వేయర్‌గా విధులు నిర్వహిస్తున్న హహోబిలం శ్రీనివాస్ ఇదే మండలం యూసుఫ్ పేట గ్రామానికి చెందిన తీగల మల్లేశం అనే వ్యక్తి భూమిని సర్వే చేయడానికి బుధవారం యూసుఫ్ పేట గ్రామానికి వెళ్లాడు. సర్వేచేసి తిరిగి వస్తుండగా గ్రామ బస్టాండ్ సమీపంలో అదే గ్రామానికి చెందిన ఎరుపుల శ్రీనివాస్, ఎరుపుల గంగయ్య సర్వేయర్ బైక్‌ను ఆపి దుర్భాషలాడుతూ దాడి చేశారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆ ఇద్దరిపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

ల్యాబొరేటరీకి నోటీసులు

హత్నూర, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): హత్నూర మండల పరిధిలోని గుండ్లమాచునూర్ గ్రామ శివారులోని కోవాలెంట్ ల్యాబొరేటరీస్ పరిశ్రమకు నోటీసులు జారీ చేసినట్లు ఎంపీవో యూసుఫ్ తెలిపారు. పరిశ్రమ విస్తరణలో భాగంగా నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేసినట్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు యాజమాన్యానికి గ్రామ కార్యదర్శి ద్వారా నోటీసు జారీ చేసినట్లు ఎర్కొన్నారు. నిర్మాణాలకు ఎలాంటి అనుమతులు ఉన్నా.. వీలైనంత త్వరగా గ్రామ పంచాయతీ కార్యాలయంలో అందజేయాలని నోటీసులో పేర్కొన్నట్లు చెప్పారు.

వ్యక్తి అదృశ్యం..

చేగుంట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : వ్యక్తి అదృశ్యమైన సంఘటన చేగుంట మండల పరిధిలోని కసాన్పల్లితండాలో గురువారం చోటు చేసుకుంది. చేగుంట ఎస్ఐ చైతన్యకుమార్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన కేతావత్ బిచ్చ ఈ నెల 8న చేగుంట మండల కేంద్రంలోని ఆస్పత్రికని వెళ్లి తిరిగిరాలేదు. బంధుమిత్రుల వద్ద వెతికినా ఆచూకీ లభించకపోవడంతో గురువారం కుటుంబ సభ్యులు చేగుంట పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

అక్రమ ఇసుక నిల్వల సీజ్

పాపన్నపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి) : అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక కుప్పలను అధికారులు సీజ్ చేశారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఎన్కేపల్లి గ్రామ శివారులో, గ్రామంలో ఇళ్ల వద్ద అక్రమ ఇసుక నిల్వ ఉన్నాయని సమాచారం అందింది. దీంతో గురువారం మండల ఆర్ఐ నాగరాజు, ఏఎస్సై సంగన్న సిబ్బందితో దాడులు చేసి అక్రమంగా నిల్వ ఉంచిన సుమారు 15 ట్రాక్టర్ల నాలుగు ఇసుక కుప్పలను సీజ్ చేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

●మెదక్ కల్చరల్ : మెదక్ మండలంలోని రాయిన్‌పల్లి గ్రామపరిధిలో అనుమతి లేకుండా అక్రమంగా 5 ట్రాక్టర్ల ఇసుక డంపు నిల్వ ఉంచారు. సమాచారం అందుకున్న తహసీల్దార్ లక్ష్మణ్ బాబు ఆదేశాలతో ఆర్ఐ లక్ష్మణ్ ఆధ్వర్యంలో పోలీస్ అధికారులతో కలిసి గురువారం అక్రమంగా నిల్వ ఉన్న ఇసుకను సీజ్ చేశారు.

హోటల్‌కు రూ.10వేల జరిమానా

తూప్రాన్, ఫిబ్రవరి13(ఆంధ్రజ్యోతి): కుళ్లిన పదార్థాలు సర్వ్ చేసిన ఓ హోటల్‌కు మున్సిపల్ అధికారులు జరిమానా విధించారు. వివరాల్లోకి వెళితే.. తూప్రాన్ పట్టణ హైవే బైపాస్‌లోని శ్రీరాఘవేంద్ర విజిటెరియన్ రెస్టారెంట్‌లో టిఫిన్ చేసేందుకు వచ్చిన వ్యక్తులకు కుళ్లిన పదార్థాలు సర్వ్ చేశారు. దీనిపై ప్రశ్నిస్తే సరైన సమాధానం చెప్పకపోవడంతో వారు పోలీస్, మున్సిపల్, ఫుడ్ సెఫ్టీ అధికారులకు ఫిర్యాదు చేశారు. మున్సిపల్ మేనేజర్ రఘువరన్ ఆధ్వర్యంలో హోటల్‌ను తనిఖీ చేయగా టిఫిన్లు కుళ్లిపోయిన వాసన వచ్చాయి. దీంతో మున్సిపల్ మేనేజర్ రఘువరన్ హోటల్ యాజమాన్యానికి రూ.10వేల జరిమాన విధించారు. ఫుడ్ సెఫ్టీ అధికారులు వచ్చి హోటల్‌పై చర్యలు తీసుకోవాలని బాధితులు డిమాండ్ చేశారు.

ఎండుగంజాయి స్వాధీనం

పటాన్‌చెరు, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): గంజాయిని తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేశారు. ఎక్సైజ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పటాన్‌చెరు మండల పరిధిలోని జాతీయ రహదారిపై లక్డారం గేట్ వద్ద ఎక్సైజ్ ఎస్ఐ హన్మంతు వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఆ సమయంలో అటుగా బైక్‌పై వెళ్తున్న ఇద్దరు అనుమానాస్పదంగా కనిపించడంతో వివరాలు సేకరించగా పటాన్‌చెరు పట్టణానికి చెందిన ఎం.అఖిల్, ఎం.శశాంక్‌గా తెలిసింది. వారి వద్ద తనిఖీలు చేయగా అరకిలో ఎండు గంజాయిని లభించింది. ఈ మేరకు నిందితులను అరెస్ట్ చేసి వారి నుంచి రెండు సెల్‌ఫోన్‌లు, స్కూటీని స్వాధీనం చేసుకున్నారు. నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తామని ఎస్ఐ తెలిపారు.

సరిపోదా పారిశ్రామిక కాలుష్యం

(5వ పేజీ తరువాయి)

పరిస్థితులు నెలకొంటాయని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన బాటపట్టారు.

పట్టించుకోరేమోనని భయం

మూడు దశాబ్దాల క్రితం ఉమ్మడి జిన్నారం మండల పరిధిలో పరిశ్రమల ఘన వ్యర్థాలను శుద్ధిచేసేందుకు ఏర్పాటు చేసిన వేస్ట్ మేనేజ్‌మెంట్ ప్లాంట్‌తో ప్రస్తుతం తీవ్రమైన జల, వాయు కాలుష్య సమస్యలు నెలకొన్నాయి. అప్పట్లో శుద్ధి కేంద్రంలో విదేశీ టెక్నాలజీ వాడుతామని, శాస్త్రీయ పద్ధతుల్లో వ్యర్థాలను శుద్ధి చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ కొద్దిరోజులకే నిర్వహణ సరిగ్గా లేకి శుద్ధి ప్లాంటు కాస్తా కాలుష్య కాసారంగా మారింది. నేడు ఆ కేంద్రం నుంచి వెలువడుతున్న కాలుష్యంతో స్థానికులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ప్యారానగర్ డంప్‌యార్డులో నూతన టెక్నాలజీ అంటూ ప్రభుత్వం చెబుతున్నా.. భవిష్యత్తులో డంప్‌యార్డు పరిస్థితి కూడా శుద్ధి కేంద్రంలాగే గాడితప్పి తమకు ముప్పుగా మారుతుందని ప్రజలు భయపడుతున్నారు.

డంపుయార్డ్ వస్తే జీవించలేం : చిమ్ముల గోవర్ధన్‌రెడ్డి, జేఏసీ నాయకుడు

ప్యారానగర్‌లో డంపుయార్డ్ ఏర్పాటు చేస్తే చుట్టుపక్కల గ్రామా ల్ల జీవించలేని పరిస్థితులు నెలకొంటాయి. ఇప్పటికే పరిశ్రమల కాలుష్యంతో సతమతమయ్యే ఈప్రాంతంలో డంపుయార్డ్ ఏర్పాటు ప్రతిపాదన వెంటనే విరమించుకోవాలి.

బైక్‌లు, సిలిండర్లు చోరీ

● గ్రామస్థులకు పట్టుబడిన దొంగలు
● పోలీసులకు అప్పగింత

ఫుల్‌కల్/జోగిపేట, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): బైక్‌లు, సిలిండర్లు అపహరించుకుని వెళ్తున్న ముగ్గురు దొంగలు గ్రామస్థులకు పట్టుబడిన సంఘటన పుల్కల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్దారెడ్డిపేట గ్రామంలో చోటు చేసుకున్నది. స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. నెల రోజులుగా మంతూరు, పెద్దారెడ్డిపేట, రాయిపహాడ్ గ్రామాల్లో తరచుగా దొంగతనాలు జరుగుతున్నాయి. దీంతో పెద్దారెడ్డిపేటలో యువకులు రాత్రి వేళలో గస్తీ తిరుగుతున్నారు. ఈ క్రమంలో బుధవారం అర్ధరాత్రి రెండు బైక్‌లపై ఓ మహిళతో పాటు మరో ఇద్దరు యువకులు రెండు గ్యాస్ సిలిండర్లను తీసుకుని వెళ్తున్నారు. గమనించి గ్రామ యువకులు వారిని వెంబడించి పట్టుకుని ప్రశ్నించగా పొంతనలేని సమాధానాలు చెప్పారు. ఆగ్రహించిన యువకులు వారిని గ్రామంలో బంధించి దేహశుద్ధి చేయగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నారు. తమ పేర్లు షాహీన్, ఫిరోజ్, సద్దాం అని, కర్ణాటక రాష్ట్రానికి చెందినవారమని తెలిపారు. వట్‌పల్లిలో రెండు బైక్‌లు, బ్రాహ్మణపల్లి చౌరస్తా వద్ద ఓ హోటల్‌లో రెండు గ్యాస్ సిలిండర్లను అపహరించినట్లు చెప్పారు. దీంతో యువకులు పుల్కల్ ఎస్ఐ క్రాంతికుమార్ పాటిల్‌కు సమాచారం అందించగా, అక్కడికి చేరుకుని ఆ ముగ్గురిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇదివరకే వీరిపై జోగిపేట, వట్‌పల్లిలో పలు దొంగతనాల కేసులు నమోదై ఉన్నాయి. అనంతరం జోగిపేట పోలీసులు వారిని అదుపులోకి తీసుకున్నారు. కాగా, హోటల్ యజమాని ఫిర్యాదు మేరకు గురువారం ఎస్ఐ పాండు తన సిబ్బందితో కలిసి ఘటనాస్థలానికి వెళ్లి సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా దొంగతనం చేసింది వీరేనని తేలింది. అంతేకాకుండా రెండు మూడు నెలలుగా పుల్కల్ మండలం మంతూర్, రాయిపాడ్, పెద్దారెడ్డిపేటల్లో పలు దొంగతనాలకు పాల్పడినట్లు నిందతులు ఒప్పుకున్నారు.